ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

➤ 2వ పేజిలో..

SATURDAY 02ND MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 45 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 02 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 45 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట

- పండించిన పంటల అమ్మకం కోసం యాప్
- 4న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- నేరుగా సేంద్రియ ఉత్పత్తులు కొనుగోలుకు వీలు

హైదరాబాద్,మే1 తెలంగాణ వ్యవసాయ రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. సేంద్రీయ సాగు చేస్తున్న రైతులకు అండగా నిలిచేందుకు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మే 4వ తేదీన సేంద్రీయ ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ టిజి ఆర్గానిక్స్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు, జన్యుమార్పిడి పంటలకు స్వస్తి పలికి.. సహజ వనరులు, సేంద్రీయ

➤ మిగతా 2వ పేజిలో..

# తాగునీటి సమస్య రాకుండా చూడాలి

- వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్
- చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా
- ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు
- హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే1 రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , ఐఎండి హెచ్చరికల నేపధ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ -2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా

➤ మిగతా 2వ పేజిలో..

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకాలానికి జీతం

- మూడ్రోజుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత
- ఆర్టీసీ సంఘాలకు సిఎం రేవంత్ హామీ



హైదరాబాద్,మే1 రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్థనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఇటీవల తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల పాటు సమ్మె చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపింది. చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించారు.

## ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం
- మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట,మే1 ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం

➤ మిగతా 2వ పేజిలో..

## ఉపాధి కూలీలతో కలిసి పనిచేసిన సీతక్క

➤2వ పేజిలో..

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది




- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బిఆర్‌ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్‌ఎస్ పార్టీదే
- మే డే ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

➤ మిగతా 2వ పేజిలో..

## కార్మికుల హక్కులు కాపాడుతున్నాం

- అన్ని రంగాల కార్మికులకు సర్కార్ అండ
- మే డే వేడుకల్లో కార్మిక మంత్రి వివేక్
- కార్మికులకు శ్రమశక్తి అవార్డుల బహుకరణ



హైదరాబాద్,మే1 కార్మికుల హక్కులు కాపాడేందుకు కృషి చేస్తున్నామని, కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి. అన్ని రంగాల కార్మికులకు అండగా ఉంటామన్నారు. మే డేను పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి.. కార్మికులకు శ్రమశక్తి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సూచనలతో గిగ్ వర్కర్లకకు భద్రత కల్పిస్తున్నామని అన్నారు. గిగ్ వర్కర్ల బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం మంచి పరిణామం అన్నారు. 4 లక్షల గిగ్ వర్కర్లకు మేలు జరగనున్నట్లు తెలిపారు. కార్మికుల విషయంలో యాజమాన్యాల దృక్పథం మారుతుందన్నారు. కార్మికుల భద్రత కోసం యాజమాన్యాలు మరింత కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కార్మికులకు మెళకువలు నేర్పిస్తామని తెలిపారు. యువతకు స్కిల్స్ పెంచి.. ఉపాధి కల్పించేందుకు ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివేక్ తెలిపారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకుని ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 120 ఏటీసిల్లో రూ.4 వేల కోట్లతో ట్రైనింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటీసీ సెంటర్లలో స్టూడెంట్స్ కు రూ.2500 స్కాలర్ షిప్స్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చర్ రంగాన్ని కూడా కోర్సుల్లో చేర్చినట్లు చెప్పారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం టామ్ కామ్ కు ఓసీఎం రేవంత్ 90 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. యువతకు జర్మన్ భాష నేర్పిస్తున్నట్లు చెప్పారు. యువతలో స్కి÷-ల్స్ పెంచేందుకు ఏటీసీ సెం...

➤ మిగతా 2వ పేజిలో..

# సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట

➤ మొదటి పేజి తరువాయి

ఎరువులతో పంటలు పండించడమే సేంద్రీయ వ్యవసాయం. నేటి ఆధునిక కాలంలో అధిక దిగుబడుల కోసం రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా, మనం తినే ఆహారం విషతుల్యమవుతోంది. వాతావరణం కూడా దెబ్బతింటోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా సేంద్రీయ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. చాలామంది రైతులు ఆసక్తితో సేంద్రీయ సాగు వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. మార్కెట్‌లో సరైన గుర్తింపు, నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం వల్ల వినియోగదారుల్లో నమ్మకం కలగడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం యాప్‌ను తీసుకువస్తోంది. దీని ద్వారా రైతులు పండించిన పంటకు సరైన ధర, వినియోగదారులకు కల్తీలేని ఆహారం లభించనున్నాయి. తెలంగాణ సేంద్రీయ సాగులో ఈ యాప్ ఒక నూతన విప్లవానికి నాంది కానుంది. ప్రస్తుతం దాదాపు 500 మంది రైతులు యాప్ లో ఉన్నారు. తెలంగాణలో సేంద్రీయ ధృవీకరణ సేవలు ఇస్తున్న ఇతర రీజినల్ కౌన్సిల్స్ అయిన ఏకలవ్య ఫౌండేషన్, సెంటర్ ఫర్ సస్టైయినబుల్ అగ్రికల్చర్ తో ఇతర ఆర్గానిక్ రైతుల వివారాలు కూడా ఈ యాప్ లో పొందుపరచడం జరుగుతుంది. సుమారు 100 కు పైగా ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ఈ యాప్ లో కస్టమర్లకు అందుబాటులో ఉంచడం జరిగింది .రైతు మొబైల్ నంబర్, చిరునామా, లొకేషన్ వివరాలు పొందవచ్చు .రైతు వద్ద అందుబాటులో ఉన్న ధృవీకృంచిన వివిధ ఆర్గానిక్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర విత్తన / సేంద్రీయ ధృవీకరణ అథారిటీ ద్వారా సేంద్రీయ ధృవీకరణ సర్టికెట్లు పొందిన రైతుల వివరాలు మాత్రమే యాప్ లో ఉంటాయి . ఈ యాప్ ద్వారా కేవలం ఆర్గానిక్ రైతు వివరాలు, మరియు అతన వద్ద అందుబాటులో ఉండే ప్రొడక్ట్స్ వివరాలు మాత్రం ఈ యాప్ లో ఉంచడం జరిగింది. ఆర్గానిక్ ప్రొడక్ట్స్ రేటు ను నిర్ణయించే అధికారం రైతుకు మాత్రమే ఉంటుంది. కావునా రైతును నేరుగా సంప్రదించి ధర విషయాలు చర్చించుకోవచ్చు.

## జూన్2 నాటికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

హైదరాబాద్,మే1 అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పధంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మేయర్లు, ఛైర్‌పర్సన్లకు అవగాహన

పట్టణ పరిపాలన, ప్రణాళికలపై రెండ్రోజుల శిక్షణ

హైదరాబాద్,మే1 మహిళాప్రజాప్రతినిధుల నాయకత్వసామర్థ్యాలను పెంపొందించడం, పట్టణ పాలనలో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే దిశగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో రెండ్రోజుల శిక్షణ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం, పురపాలక శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో వరంగల్, హైదరాబాద్ రీజియన్స్ పరిధిలోని మహిళా మేయర్స్ ,చైర్‌పర్సన్స్ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరుసగా రెండ్రోజులు పాటు హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళాప్రజాప్రతినిధుల నాయకత్వసామర్థ్యాలనుపెంపొందించడం,పట్టణ పాలనలో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే దిశగా మార్గదర్శనం చేయడం లక్ష్యంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టి.కే.శ్రీదేవి పాల్గొని నూతనంగా ఎన్నికైన మహిళలను అభినందించడం తో పాటు వారికి దిశ నిర్దేశం చేశారు . మున్సిపాలిటీల అభివృద్ధిలో చైర్‌పర్సన్స్ మరియు మేయర్స్ పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, పట్టణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో నాయకత్వ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు.

# ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

➤ మొదటి పేజి తరువాయి

ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామని అన్నారు. ఆర్టీసీపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ మంత్రులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్‌లలో కొత్తబస్సులు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. 7 లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా.. ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

హైదరాబాద్,మే1 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్‌ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ‘ తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పధంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో్గ ÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్‌ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## ఉపాధి కూలీలతో కలసి పనిచేసిన సీతక్క

ములుగు,మే1: మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు తిరిగి వెళ్లాలని కూలీలకు మంత్రి సీతక్క సూచించారు.

## కార్మికుల హక్కులు కాపాడుతున్నాం

➤ మొదటి పేజి తరువాయి

రంగంలో ఉన్నవారికి ఈఎస్‌ఐ సదుపాయం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. శంషాబాద్, రామగుండంలో 100 బెడ్స్ హాస్పిటల్స్, మహబూబ్ నగర్ లో 30 బెడ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్మికుల కోసం పీజేఆర్ పేరుతో లైఫ్ టైం అచీవ్?మెంట్ అవార్డు వచ్చే ఏడాది నుంచి ప్రకటిస్తామని తెలిపారు. కార్మికుల పక్షాన పీజేఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. కార్మికుల కోసం మల్టీస్పెషలిటీ హాస్పిటల్ పెట్టాలని డిమాండ్ వస్తోందని.. ఆ దిశగా కూడా ఆలోచన చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగరేణి కార్మికుల పెన్షన్ పెంచాలని.. పెన్షన్ పెరిగేవరకు పోరాడతానని అన్నారు వంశీకృష్ణ. కాకా స్ఫూర్తితో కార్మికుల కోసం పోరాటం చేస్తానని అన్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం మంత్రి వివేక్ పోరాడారని..4 లక్షల మంది గిగ్ వర్కర్లకు మేలు జరగనుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు ఆశీర్వదించి తనను పార్లమెంట్ కు పంపించారని అన్నారు. కార్మికులకు దివంగత కాకా సేవలు చిరస్మరణీయమని.. సింగరేణి కార్మికులను కాకా ఆదుకున్నారని అన్నారు. కార్మికులకు పెన్షన్ సౌకర్యం తీసుకొచ్చిందే కాకా అని అన్నారు. రాష్ట్రంలో 65 ఎటిసి సెంటర్లు ఏర్పాటు చేసుకున్నామని... ఈ సెంటర్ల ద్వారా యువత స్కిల్ పెరుగుతుందని అన్నారు. మే డే వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్, లేబర్ కమిషనర్ సత్పతి పమేల, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ దాసరి హరిచందన, లేబర్ అడిషనల్ కమిషనర్ గంగాధర్, కార్పొరేటర్ విజయరెడ్డి , రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
డ్రగ్స్ నియంతరణకు మరింత కఠన చర్యలు
డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్,మే1 తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

## ఇక వడివడిగా పోలవరం పూర్తి

2027 జూన్ నాటికి పూర్తయ్యేలా కేంద్రం ప్రణాళిక
తాజాగా మరో రూ.3,300 కోట్ల నిధుల విడుదలకు అంగీకారం
ఢిల్లీలో కేంద్రజలశక్తి కార్యదర్శితో ఎపి సిఎస్ తదితరుల భేటీ

న్యూఢిల్లీ,మే1:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వరప్రదాయిని, జీవనాడి అయిన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టు నిర్మాణ గడువును 2027 జూన్ నాటికి ఖరారు చేయడంతో పాటు, నిధుల కొరత లేకుండా భారీ కేటాయింపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర జలశక్తి శాఖ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే రూ.2,300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.3,300 కోట్ల అదనపు నిధుల మంజూరుకు అంగీకరించింది. ఈ నిధులను వచ్చే సెప్టెంబర్ నాటికి విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనివల్ల ప్రాజెక్టు పనులతో పాటు పునరావాస కార్యక్రమాలు వేగవంతం కానున్నాయి.ప్రాజెక్టు పురోగతిపై శుక్రవారం న్యూఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జల వనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు , ఇతర ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు , ముంపు ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో, 194.6 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించేలా తదుపరి కార్యాచరణను కార్యదర్శి కాంతారావు నిర్దేశిరచారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రెండో దశ భూసేకరణ , పునరావాస ప్యాకేజీ అమలుపై కూడా అధికారులు ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు స్వయంగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతాలు , ముంపు గ్రామాల్లో పర్యటించారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

- కార్మిక హక్కుల రక్షణకై పోరాడాలి చిలువేరు స్వామి



రామగిరి (పెద్దపల్లి జిల్లా)) మే 01 అక్షరం న్యూస్ :

మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రామగిరి మండల కలవచర్లలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘంఆధ్వర్యంలో 141వ మే డే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో స్వామి మాట్లాడుతూ, 1886లో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు, మేడే వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని, ఇతర చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొన్నారు.??కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షరీఫ్, కుసుమ సురేష్, వెంగళ రాములు, బైరి శంకర్, తన్నీరు విష్ణువర్ధన్, రోశయ్య, బనుకు అంజయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరరులను ఆశీర్వదించిన ...వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మీ శ్యామ్ బాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా (అక్షరం న్యూస్)

భారత దీపిక తేజావత్ సాయికిరణ్ వివాహ వేడుక ఘనంగా వైరాలో జరిగింది.

శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుకు చెందిన బానోత్ దీపిక తేజావత్ సాయి కిరణ్ వివాహం మహోత్సవం వైభవంగామిట్టపల్లి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.వివాహ మహోత్సవానికి 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు హాజరై నూతన వధూవలను అక్షింతలేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వంక్డోత్ భిక్య, యడ్ల పృథ్వీ, చంద్ర, అనిఫ్, తేజవత్ బాలమ్మ (బాల్య) నాగమణి , 20 వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రమ జీవుల త్యాగానికి ప్రతీక మేడే

- ఎ.ఐ.టి.యూ.సి కార్యాలయంలో ఘనంగా వేడుకలు.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 1/ అక్షరం న్యూస్ –:

శ్రమ జీవుల త్యాగానికి ప్రతీక మేడే అని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ లు అన్నారు. శుక్రవారం స్థానిక ఏ.ఐ. టి యూ సి కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎర్ర జెండాను ఆవిష్కరించి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మే డే అనేది కార్మిక వర్గం రక్తంతో రాసుకున్న చరిత్ర అని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరారు.సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మకానికి పెట్టడం దేశద్రోహ చర్య అని మండిపడ్డారు. కార్మికుల ఉద్యోగ భద్రత, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ హక్కులను కాపాడాలని హెచ్చరించారు.తక్షణమే యాజమాన్యం ప్రభుత్వం పాత పద్ధతిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి మెడికల్ ఆన్ పిట్ చేసి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి నాయకులు కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఎగ్గేటి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కల్వల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, సీనియర్ పార్టీ నాయకులు రాయబారపు వెంకన్న,బండారి రాజేశం, తాళ్లపల్లి వీరయ్య, ఎండి రసూలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, తోట వెంకటస్వామి, అన్ని గనుల డిపార్ట్మెంట్లసేఫ్టీ కమిటీ, పిట్ కమిటీ నాయకులు కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనకల్ గ్రామంలో ఘనంగా మేడే దినోత్సవం వేడుకలు..

- కార్మికులకు మజ్జిగ అల్పాహారం అందజేసిన..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు
- అడపా అనిల్ చౌదరి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 తల్లాడ (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కార్మికులకు మజ్జిగ, అల్పాహారం కార్మికులకు అందించి, కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూగత 140 సంవత్సరాల క్రితం కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు అధిక పని గంటల శ్రమ దోపిడి పై శ్రామికులు పోరాటాలు జరిపి తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే. హక్కుల సాధనకై రక్తతర్పణం తోడినిన రక్తంతో ఎరుపెక్కిన జెండానే శ్రామికుల జెండా అని ఆయన అన్నారు. హక్కులు సాధించుకున్న మే ఒకటో తేదీని గత 140 సంవత్సరాల నుండి ప్రపంచ కార్మికుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఆనాడు శ్రామికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను, చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం చట్టాలు హక్కులను కాలరాస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తేలు పుట్ట శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ల రవి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు కోడూరి వీరబాబు ముదిరాజ్, గ్రామపంచాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేడే.అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 తల్లాడ (అక్షరం న్యూస్)

ఘనంగా మేడే వేడుకలు రంగం బంజర గ్రామంలో జరిగాయి..అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో కార్మికులు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా. వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్. పగడాల లచ్చిరెడ్డి. ధర్మసోత్ దశరథ్ నాయక్. పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దశరథ్ నాయక్. లచ్చి రెడ్డి . మాట్లాడుతూ. ముందుగా కార్మిక సోదరులకు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచుకున్నారు. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీలు పెరగడంతో కార్మికులపై పని భారం చాలా ఎక్కువైంది. తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, విశ్రాంతి లేకుండా పని చేయించడం వంటి సమస్యలు తీవ్రంగా ఉండేవి. దీంతో కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమాలు ప్రారంభించారు. 1886 మే 1న లక్షలాది మంది కార్మికులు సమ్మెకు దిగారు. “రోజుకు 8 గంటల పని -- 8 గంటల విశ్రాంతి -- 8 గంటల వ్యక్తిగత జీవితం” అనే నినాదంతో పోరాటం చేశారు. ఈ ఉద్యమం ప్రపంచ కార్మిక చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచింది.తర్వాత అనేక దేశాలు కార్మిక హక్కులను చట్టబద్ధం చేశాయి. కనీస వేతనం, పని గంటల పరిమితి, సెలవులు, మహిళా మరియు బాల కార్మికుల రక్షణ వంటి అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి.భారతదేశంలో మే డే ప్రాధాన్యం:

కార్మికుల ఐక్యతకు ప్రతీక శ్రమకు గౌరవం తెలిపే రోజుకార్మిక హక్కులపై అవగాహన కలిగించే సందర్భం సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్రను గుర్తుచేసే దినంప్రసిద్ధ నినాదాలు కార్మికుల శ్రమే దేశ సంపద.”శ్రమకు గౌరవం -- కార్మికులకు భద్రత.”కార్మికుల ఐక్యతే విజయానికి మార్గం. ఈ కార్యక్రమంలో తాటి అప్పారావు. భాస్కరరావు. జానకి రాములు పిచ్చయ్య వెంకటకృష్ణ. సుబ్బయ్య. లక్ష్మయ్య. విజయ్ బాబు రాములు నరసింహారావు. రాము నాగేశ్వరరావు నరసింహారావు బసవయ్య శీను వీరయ్య కృష్ణయ్య నాని కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## శ్రామిక శక్తి అవార్డు అందుకున్న కోట రవీందర్ రెడ్డి

- కార్మిక హక్కుల కోసం పోరాటానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:

మే డే సందర్భంగా సింగరేణిలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ప్రముఖ కార్మిక నేత కోట రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక శ్రామిక శక్తి అవార్డు”కు ఎంపికయ్యారు. ఈ అవార్డును శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.అవార్డు స్వీకరణ అనంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ అవార్డుకు కారణమైన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు, ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్మిక రంగంలో ఇప్పటివరకు చేసిన పోరాటాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కష్టపడితేనే గౌరవం -- కార్మికుల గొప్పతనాన్ని చాటినఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి మే 1: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే 1వ తేదీ సందర్భంగా ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంజయ్య నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ కార్మికుల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు తమ శ్రమతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న కార్మికులకు ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. మనం జరుపుకునే ప్రతి దినోత్సవం వెనుక కార్మికుల కృషి ఉందని, వారి కష్టం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మికుల్లో స్ఫూర్తి నింపి, మరింత ఉత్తమమైన పనులు చేయడానికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రతి కార్మికుడు తన పనిని గౌరవంగా తీసుకుని కష్టపడి పనిచేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన ఉద్బోధించారు.అలాగే, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు సాగర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికులకు మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షుడు సూర కృష్ణ సాగర్,రంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షుడు సుధాకర్, సురేష్ సాగర్, వేలాద్రి రామకృష్ణ, జి తిరుపతయ్య ఎస్ రాజు, ఎస్ బాలస్వామి, చిన్న సాగర్, మహేందర్ సాగర్, శ్రీను, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీత పుల్లూరి లక్ష్మణ్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 1/ అక్షరం న్యూస్ –:
మేడే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో మేడే వేడుకల్లో మందమరి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరు లక్ష్మణ్ శ్రమశక్తి అవార్డు 2026ను అందుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కార్మిక, గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట్ స్వామి, పర్యటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీకృష్ణ లు హాజరై పుల్లూరి లక్ష్మణ్ కి శ్రమశక్తి అవార్డును ప్రశంస పత్రంను అందించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో డిసిసి సెక్రటరీ మున్సిపాలిటీ ఇంచార్జ్ గోపతి భానేష్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు పాషా, పైడిమల్ల నర్సింగ్, మాజీ ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షులు సంఘీ సంతోష్, బండి శంకర్, కొలిపాక సదానందం, సామ్యూల్, సుద్దాల రాజ్ కుమార్, మహంత్ అర్జున్, ఎం.డి నయీమ్, రాయబారపు కిరణ్, గడ్డం మహేష్, సుమంత్, వర్షిత్ లు పాల్గొన్నారు.

## బేగంపేట్‌లో వివాహ వేడుకలో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:
మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గురువారం రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బేగంపేట్‌కు చెందిన బందారపు మమత -- రాజ్‌కుమార్ వివాహం స్థానికంగా ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన తొట్ల తిరుపతి యాదవ్ నూతన జంటను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, బేగంపేట్ ఉప సర్పంచ్ సందేల రేణుక కుమార్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఉప సర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ స్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:
రామగిరి మండలం, ఆర్జీ 3 ఏరియాలో మేడే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయం కేఎల్ మహేంద్ర భవన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వై.వి. రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి హాజరయ్యారు. అలాగే బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డీటీ రావు, ఏఎల్పీ ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసీ టు ఫిట్ సెక్రటరీ సురేష్, నానాపరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, ఎస్‌డపీసీ ఫిట్ సెక్రటరీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ గనులు, విభాగాలకు చెందిన యూనియన్ ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మేడే ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్ :
మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో నాగపెల్లి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తొట్ల తిరుపతి యాదవ్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సేవలందిస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం



అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది ఆధ్వర్యంలో జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు అరటి పండ్లు , అవసరమైన వారికి దుస్తుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రోడ్డ బాపు, నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేనా దివ్య సుధాకర్, మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోషం,కొండవేనా ప్రభాకర్ యాదవ్, తొట్ల ప్రసాద్ యాదవ్, సట్ల రాజ్ కుమార్, బోదుల సురేష్, అంగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులు వాడకాన్ని రైతులు తగ్గించుకోవాలి



• **తిరుపతి**

ఓదెల/పెద్దపల్లి మే 01(అక్షరం న్యూస్)
రైతులు యూరియా రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి పంట వైవిధ్యకరణ పాటించాలని కోరారు మార్కెట్లో అధిక గిరాకీ ఉన్న రకాలు వేస్తేనే రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలియపరు ఈ సందర్భంగా శుక్రవారం ఓదెల మండలంలోని గుండ్లపల్లి రైతు వేదికలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" లో భాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీజే టి ఏ యు ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అనే నెల రోజుల అవగాహన కార్యక్రమశీలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి మరియు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ తిరుపతి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 వ రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పి జె టి ఏ యు ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా 1600 ల గ్రామాలలో కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం జిల్లాలో 64 గ్రామాల్లో జరిగే కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లేందుకు దోహదపడుతుందని ఉన్నారు

### శాస్త్రీయ పద్ధతులతో అధిక లాభాలు

రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. రైతులు యూరియా మరియు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట వైవిధ్యీకరణ పాటించాలని కోరారు. మార్కెట్‌లో అధిక గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారానే అధిక లాభాలు గడించవచ్చని ఆయన సూచించారు.

### సిఫారసు చేసిన రకాలనే సాగు చేయాలి:

సేంద్రియ సాగు విధానం పాటించాలని అదేవిధంగా తొలకరి జల్లులతో పచ్చి రొట్ట ఎరువులైనటువంటి జనుము, జీలుగా, పెసర ను వేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, మోతాదుకు మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం



దెబ్బతింటున్న దని తెలిపారు. రైతు సోదరులు విశ్వ విద్యాలయం వారు సిఫార్సు చేసిన సన్న రకాలైన తెలంగాణ సోనా, కునారం వరి 2 కేఎన్ఎమ్ 1638 సిద్ధి వరంగల్-44 హెచ్ఎంటి సోనా , జై శ్రీరామ్ వంటి వాటిని సాగు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన ఎరువులు , పురుగుమందులు, సలహాలు సూచనలు పాటించడం వల్ల రైతులకు అధిక దిగుబడి వస్తుంది అన్నారు. ప్రొక్యూర్మెంట్ ప్రైస్ లభిస్తుందని స్పష్టం చేశారు.

### సేంద్రియ సాగు మరియు భూసార పరీక్షలు:

రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని మరియు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు భూమిలో మట్టి పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగామండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పి. రవి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి, సేంద్రియ ఎరువులు వాడాలని , ప్రభుత్వం సిఫారసు చేసిన రకాలను ఎంచుకోవాలని సూచించారు ఇటువంటి మంచి కార్యక్రమం రైతుల కోసం నిర్వహిస్తునందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కళాశాల శాస్త్రవేత్తలు డా.తిరుపతి, డా .విలేకర్, భాస్కర్ ఓదెల మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్ ప్రజా ప్రతినిధులు ,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవి కుమార్, ముదిరాజ్ గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, మడక గ్రామ సర్పంచ్ ఆవల ప్రసాద్, గ్రామ పెద్దలు , ఆదర్శ రైతులు మరియు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 1 /అక్షరం న్యూస్ –:
ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్ లు హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్,ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, ఉపాధ్యక్షులు తుంగపిండి శ్రీనివాస్, దాసరి ఎల్లారం, ఆసం కొమురయ్య, నాయిని శంకర్, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, ప్రచార కార్యదర్శి కలవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు..



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఐటీ పారిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల స్థాయిలో 554 మార్కులతో రామగిరి మండలంలో ప్రతిభ చాటిన బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీమంతుల పూర్ణచందర్ తో పాటు పాఠశాల టాపర్లుగా నిలిచిన ఇల్లందుల రాంచరణ్ 536 కొట్టే లాస్యల 531లను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని మంత్రి ప్రశంసించారు.

## పన్నూరులో అభయాంజనేయ స్వామి ఆలయానికి విరాళం

- దాతలను ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం స్థానిక దాతలు ముందుకు వచ్చారు. శ్రీమతి శ్రీ గుడెల్లి రాణి -- రాజేశం దంపతులు రూ. 51,016 (యాభై ఒక వేల పదహారు రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ పెరుమండ్ల ప్రసాద్, కోశాధికారి ఉడుత ముకుందంకు అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుడెల్లి రాజేశం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి వారి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్, వార్డు సభ్యులు చేతి సుధాకర్, సల్పాల సదానందం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, గాజుల భూమయ్య, మాజీ సర్పంచ్ అల్లం తిరుపతి, మాజీ జెడ్పిటిసి మ్యాదరబోయిన శారద కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం మురళి, ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం బన్నీ, పంజాల రాకేష్ గౌడ్ తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి దాతలు ఇలాగే ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు.

## కల్వచర్లలో గీత సంపూర్ణ హవన యజ్ఞం 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:

కల్వచర్ల గ్రామంలో గీత సంపూర్ణ హవన యజ్ఞం 21వ వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. రోటిగూడెం శ్రీహరి మౌనస్వామి ఆధ్వర్యంలో, గణముక్కుల రాజమౌళిచారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తింది.2005 మే 25న ప్రారంభమైన ఈ యజ్ఞం ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి రోజున గ్రామ సుభిక్షం, లోక కళ్యాణార్థం నిరంతరాయంగా కొనసాగుతూ వస్తోంది. ప్రారంభంలో వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, ప్రస్తుతం బ్రహ్మోత్సవాల కారణంగా నిర్వాహకుడి నివాస గృహం వద్ద మెయిన్ రోడ్‌లోని వెల్డింగ్ షాపు ఆవరణలో జరుగుతోంది.ఈ ఏడాది యజ్ఞాన్ని రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. శ్రీహరి మౌనస్వామి సమక్షంలో గ్రామ దంపతులు, భక్త బృందం కలిసి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. గురువారం మహిళల చేత కుంకుమ పూజ, భక్తుల చేత గురుపూజ నిర్వహించగా, శుక్రవారం పౌర్ణమి రోజు ధ్వజారోహణం, తులసి పూజ, గోపూజ, గీత హవనయజ్ఞం, భగవద్గీత ప్రవచనాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. అనంతరం శ్రీహరి మౌనస్వామి ఆశీర్వచనం అందించారు.ండు రోజుల పాటు భక్తులకు తీర్థప్రసాదాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. గత 21 సంవత్సరాలుగా ఎటువంటి అంతరాయం లేకుండా ఈ ధార్మిక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకులను, భక్తులను పలువురు అభినందించారు. లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ యజ్ఞం మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రోటిగూడెం బృందం రామస్వామి, గణముక్కుల శంకర్, జంబోజు సత్యనారాయణ, ఐదులాపురం బాపు, అజయ్, అనిల్ చారి, రేండ్ల రమణయ్య, వీరవేని శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల చంద్రశేఖర్, హనుమాన్ దీక్షపరులు, ఇతర భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గం, జూలూరుపాడు లోని యల్లంకి గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ వెడ్స్ భవిత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లడి నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ప్రభావతి రెడ్డి,జిల్లా మహిళా నాయకురాలు ప్రతిభా రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నున్నా కృష్ణయ్య,కిషన్ నాయక్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మధు కుటుంబానికి డిప్యూటీ సీఎం భట్టి భరోసా..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)

ఉన్నతమైన విలువలు, వృత్తి పట్ల అంకితభావం కలిగిన సిపీఆర్వో మారబోయిన మధుసూదన్ మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి వెళ్లిన ఆయన, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మధు భార్య జ్యోతి, తల్లి పార్వతమ్మలతో మాట్లాడిన ఆయన, మధుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.పాత్రికేయ విలువలకు మధు నిలువెత్తు రూపమని, సమాజం పట్ల ఆయనకున్న దృక్పథం ఎందరికో ఆదర్శమని కొనియాడారు.మధు మృతి ఆ కుటుంబానికే కాకుండా వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రస్తుతం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో పనిచేస్తున్న మధు భార్య జ్యోతిని, కుమారుడి భవిష్యత్తు నిమిత్తం హైదరాబాద్ లేదా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు శాశ్వత ప్రాతిపదికన బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బీటెక్ పూర్తి చేసిన మధు కుమారుడు సూరజ్ భవిష్యత్తు బాధ్యత



తనదేనని, కార్పొరేట్ సంస్థల్లో మంచి ఉద్యోగం వచ్చేలా సహకరిస్తామని భరోసా ఇచ్చారు.దివంగత మధుసూదన్



కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆ కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వ్యక్తిగతంగానూ పూర్తి సహకారం అందిస్తానని ఆయన ప్రకటించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుంది..

- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...
- ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో
- మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా
- ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ కార్మిక



సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మికుల జెండాను ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఎగరవేశారు.దాంతోపాటు నియోజకవర్గంలో సిఐటియు ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మిక దినోత్సవం వేడుకలు జరుపుకోవటం అభినందనీయమని అన్నారు. కార్మికుల హక్కుల పోరాట ఫలితంగా మేడే ను కార్మిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు ,బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, డాక్టర్ కాప మురళీకృష్ణ , శీలం వెంకట నర్సిరెడ్డి , పమ్మి అశోక్, పనితి శ్రీనివాసరావు , ముళ్లపాటి సీతారాములు, మోర్ శ్రీకాంత్ ,సిఐటియు నాయకులు ఐఎన్ టియుసి మిషన్ భగీరథ సబ్ డివిజన్ అధ్యక్షులు పర్స రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, కందుల అర్జున్ రావు , జిల్లా సహాయ కార్యదర్శి గుడ్ల నరసింహారావు, ట్రెజరీ చిత్తార్ రాజబాబు, కాజా ఫిర్, లగడపాటి జోగారావు, అక్రమ్, కంచిపోకు ఉపేందర్, కోపూరు నాగేశ్వరరావు మోదుగు వెంకటేశ్వర్లు, అల్లు బుచ్చిబాబు, పిచ్చయ్య, నల్లగట్ల నాగేశ్వరరావు, మస్కట్ల రవి, మేకల కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ బుజ్జి, వీరంశెట్టి సీతారాములు,ధర్నా రాజశేఖర్,నరసింహారావు, వీరయ్య, మిట్టపల్లి శ్రీనివాసరావు , లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఒకతొంటి... వంద అనుమానాలు....!



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో జీఎల్ నగర్ (పాంతంలోఅనుమానాస్పదంగా మాంసం భాగంకనిపించడం స్థానికంగా కలకలం రేపింది..!

లి మాంటన్ మాసంమా... అడవిపందిమాసంమా..?

లి రంగలోకి అడవీ అధికారులువిచారణ ఘూరూ ??

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే1(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని జీఎల్ నగర్ ప్రాంతంలో అనుమానాస్పదంగా మాంసం భాగం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. ఇండియన్ బ్యాంక్ గల్లీలో రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు మాంసాన్ని తరలిస్తుండగా, అందులోని తొంటి భాగం రోడ్డుపై పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఉదయం ఆ దృశ్యాన్ని గమనించిన స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అది సాధారణ మటన్‌కు సంబంధించినదా..లేక అడవి జంతువుకు చెందినదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు, మహిళలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగడం స్థానికుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. విషయం తెలిసిన వెంటనే స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఘటనపై మండల అటవీ శాఖ అధికారి వజహాత్ ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. మాంసం ఏ జంతువుకు చెందినదో నిర్ధారించేందుకు నమూనాలను సేకరించి పరీక్షలకు పంపే చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి వజహాత్ మాట్లాడుతూ... ఘటనపై సమాచారం అందిన వెంటనే సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించాం. ప్రస్తుతం మాంసం ఏ జంతువుకు చెందినదో నమూనాలను పరీక్షలకు పంపిస్తున్నాం. ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. అడవి జంతువుల అక్రమ వేట లేదా రవాణా జరిగినట్లు తేలితే సంబంధితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.



## వేసవి సెలవుల్లో ఊర్లకు వెళ్లే వారు....ఇంటి భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి


- సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 1: వేసవి సెలవుల సందర్భంగా చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లడం సహజమని,అలాంటి వారు ఊర్లకు వెళ్లే సమయంలో ఇంటి భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఊరికి వెళ్లే సమయంలో ఇంటికి పూర్తిగా లాక్ చేసి, పక్కింటి వారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. విలువైన నగదు, బంగారు అభరణాలను బ్యాంకు లాకర్లలో జాగ్రత్త పర్చుకోవాలని, ఇంటి బయట సీసీ కెమెరాలు, అలారం సిస్టంతో పాటు లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. చెరువులు, కుంటలు, కాలువల వద్ద చిన్నారులు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అవసరంలేని ప్రయాణాలను చాలా వరకు తగ్గించుకోవాలని తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సివస్తే తగినంత నీరు తీసుకోవాలని, హీట్ స్ట్రోక్ నుంచి సాధ్యమైనంత వరకు రక్షణ చర్యలు పాటించాలని ప్రజలకు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా అవార్డు అందుకున్న శ్రీజ్యోతి భీంభరత్

- కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తా... శ్రీజ్యోతి భీమ్ భరత్.



రంగారెడ్డి జిల్లా /శంకర్పల్లి / మే 1 / అక్షరం న్యూస్– : రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు కార్మిక విభాగం అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ను ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి మరియు టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ సమావేశం లో పలువురు రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ క్రమం లో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు జిల్లా కార్మిక విభాగం మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ చేసిన కార్మిక సంక్షేమ పథకాల అవగాహనా కార్యక్రమాలకు, కార్మికుల, యాజమాన్యాల మధ్య కార్మిక సమస్యలు, అందులో ముఖ్యంగా మహిళా కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాల అవగాహనకు , సాధనకు చేసిన కృషికి గాను ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు చేతుల మీదుగా సన్మాన సత్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తనకు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆర్. ప్రకాష్ గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి గార్లకు శ్రీజ్యోతి భీమ్ భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో కార్మికుల సమస్యలతో పాటు, మహిళా సమస్యల పై కూడా వారికి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వానికి , కార్మికులకు మధ్య వారధిగా పనిచేస్తానని పత్రికా ముఖంగా తెలిపారు.

## మండేలగూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే, 01:

ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక –99 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని మం దేలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ఎస్ఐఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన, పిల్ల భద్రత. వేసవిలో పిల్లలు పెద్దలకు తెలియకుండా ఈతకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోకుండ తల్లిదండ్రులు అప్రమత్తం గా వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ డ్యాగల రాజశేఖర్, ఉప సర్పంచ్ బొనాసి కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి..

- పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం..
- మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు..
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)

సమాజానికి కళ్లూ చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్– బీ – 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.




### మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిపి అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలతో కలసి "మే డే" వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ..

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం

మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వైరా మండలం సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్ తో కలిసి హమాలీలతో మే డే వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తానను రెండు సార్లు ఖమ్మం ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిన సందర్భంలో కార్మికుల హక్కుల కోసం,సింగరేణి సమస్యలపై లోక్‌సభలో పలుమార్లు గళమెత్తినట్టు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడి కష్టం దేశ అభివృద్ధికి పునాది అని చెప్పారు.





కార్మికులకు సముచిత వేతనాలు, భద్రతా చర్యలు కల్పించడం అత్యంత అవసరమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావాలని, కార్మికుల కుటుంబాల అభ్యున్నతికి విద్య, ఆరోగ్య రంగాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్ రావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు చుంచు విజయ్, అయోధ్య మేదరమెట్ల రాము, వెంకటయ్య, శ్రీనివాసరావుల తో పాటు గ్రామ పెద్దలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపాలపూర్ క్రాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి / మే01 / అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ముల్కనూరు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... ఎల్కతుర్తి గ్రామానికి చెందిన పొన్నాల వర్షిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు,అతని తల్లి పొన్నాల విజయ (52) ముదిరాజ్, శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. విజయ తన బంధువైన ప్రవీణ్‌తో కలిసి స్కూటీపై ఎల్కతుర్తి నుంచి ముల్కనూర్ వైపు వెళ్తుండగా గోపాలపూర్ క్రాస్ రోడ్డుకు చేరుకునే సరికి ఎదురుగా వచ్చిన హార్వెస్టర్‌ను తప్పించబోయి వాహనం అదుపు తప్పింది. ఈ ఘటనలో విజయ కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను వరంగల్ హాజర ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముల్కనూరులో మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి / మే01 / అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు గిరబోయిన తిరుపతమ్మ, రాజయ్య దంపతులు రూ. 1,16,116/–లను స్వామివారి విగ్రహ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు దాతలను ఘనంగా సన్మానించి. వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావడానికి భక్తులు,దాతలు తమవంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. దేవాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని తమకు తెలిసిన మిత్రులు, బంధువులను కూడా విరాళాల కోసం ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## మండలంలో మినీ డైరీల ఏర్పాటు కోసం దరఖాస్తులు ఆహ్వానం




హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి / మే01 / అక్షరం న్యూస్ –:

మండలంలోని నిరుద్యోగ యువకులు పశుపోషకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మినీ డైరీ యూనిట్ల ఏర్పాటు కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, బీసీ కార్పొరేషన్ పరిధిలో మినీ డైరీ యూనిట్‌కు రూ.2.40 లక్షల వ్యయంతో పథకం అమలు చేయబడుతుందని, ఇందులో 70 శాతం సబ్సిడీగా, మిగతా 30 శాతం బ్యాంకు రుణంగా అందజేస్తారని వివరించారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూడా మినీ డైరీ యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ యూనిట్‌కు రూ.2 లక్షల వ్యయం ఉండగా అందులో 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారని చెప్పారు.అభ్యర్థులు మే 5, 2026 లోపు ఆఫ్‌లైన్ దరఖాస్తు ఫారాలను భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

## తండ్రి--కొడుకుల విరాళాలు..దేవాలయ నిర్మాణానికి అండగా దాతృ కుటుంబం

- మల్లికార్జునస్వామి దేవస్థానం నిర్మాణానికి ఉదార విరాళం.



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి / మే01 / అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధికి గ్రామానికి చెందిన దొండ పోచయ్య--కనకతార దంపతులు రూ.1,50,000 విరాళంగా అందజేశారు. అలాగే వారి కుమారుడు అనిల్ యాదవ్--అక్షయ దంపతులు ఉత్సవ విగ్రహం కోసం రూ.1,16,000 విరాళంగా సమర్పించారు.తండ్రి--కొడుకులు కలిసి అందించిన ఈ విరాళాలు దేవాలయ నిర్మాణానికి విశేష ప్రోత్సాహాన్ని అందించాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు దాతృ కుటుంబాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అనిల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ దేవస్థానం నిర్మాణంలో తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి కృపతో ఉత్సవ విగ్రహం కోసం విరాళం అందించగలిగామని ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావడం తమ కుటుంబానికి గర్వకారణమని పేర్కొన్నారు.దేవస్థాన నిర్మాణం పవిత్ర కార్యక్రమమని గ్రామంలోని ప్రతి భక్తుడు తన వంతు సహాయం అందించాలని ఆయన కోరారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచేలా అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఇక దేవస్థాన కమిటీ కూడా భక్తులు, దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించి నిర్మాణ కార్యక్రమానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## దగ్గర్లోనే న్యాయం..ఎల్కతుర్తికి కోర్టు మంజూరు.

- ఎల్కతుర్తికి న్యాయస్థానాం మంజూరు.
- ప్రజలకు సత్వర న్యాయం అందుబాటులోకి సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి...



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే01 / అక్షరం న్యూస్ –:

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొత్త న్యాయస్థానం మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే హుస్నాబాద్‌లో న్యాయస్థానం ఉన్నప్పటికీ ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం మంత్రి పోన్నం ప్రభాకర్ దూరదృష్టికి నిదర్శనమని స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ న్యాయస్థానం ఏర్పాటుతో ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాల ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా స్థానిక న్యాయవాదులు స్టాంప్ వెండర్లు వంటి వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

కొత్త న్యాయస్థానం ద్వారా ఒక న్యాయమూర్తి, 10 నుంచి 15 మంది సిబ్బందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఇది నిరుద్యోగ యువతకు ఒక మంచి అవకాశం అవుతుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను దగ్గర్లోనే పరిష్కరించుకునే వీలు కల్పించిన మంత్రి పోన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో బొజ్జపూరి అశోక్ ముఖర్జీ,కవ్వ లక్ష్మారెడ్డి, మంగ రామచంద్రం, మాడుగుల కొమురయ్య, కొలుగూరి రాజు,డాక్టర్ ఎదలాపురం తిరుపతి, డ్యాగాల సారయ్య, చెప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి..
- మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి..
- మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..







ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్) మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు



ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు.మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగొలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలి...

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి..
- మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతం చేయాలి..
- మంత్రులు తుమ్మల, ఉత్తమ్, సిఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు




సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు 48 గంటల్లో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి మే 4 నుంచి నిర్వహించే వ్యవసాయ ప్రత్యేక వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని, మట్టి పరీక్షలు, ఎరువుల సమర్థ వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కనీస మద్దతు ధర చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో, అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వైరా నియోజవర్గ స్థాయి సమావేశ సభను పరిశీలిస్తున్న డిఎల్పిఓ జి.విజయలక్ష్మి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 వైరా (అక్షరం న్యూస్)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వైరా నియోజవర్గ స్థాయి సమావేశ సభను డిఎల్పిఓ జి.విజయలక్ష్మి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా ఎస్సై పుష్పాల రామారావు, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళి కృష్ణ, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, శీలం. చంద్రశేఖర్ రెడ్డి, ప మ్మీ అశోక్, దొడ్డ పుల్లయ్య, ఎంపీడీవో బానోత్ సక్రు, ఎమ్మార్వో సురేష్, వీరంశెట్టి సీతారాములు, మచ్చ బుజ్జి, తేలూరి వీరయ్య, తదితరులు పరిశీలించారు.

## ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టి.సి.యస్. కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థి....



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)
ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ టి.సి.యస్. కు తమ కళాశాలకు చెందిన విద్యార్థి చిల్లపల్లి శివరామ్ ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్ (ఎన్.క్యూ.టి.) ద్వారా ప్రవేశ పరీక్షలో పాల్గొని డిజిటల్ కేటగిరిలో ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివరామ్‌ను అభినందించారు. టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టి.సి.ఎస్.) లో సిస్టమ్స్ ఇంజనీర్ గ్రేడ్ సి-1కు తమ విద్యార్థి శివరామ్ ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. శిక్షణ కాలం అనంతరం శివరామ్‌కు 7.09 లక్షల వార్షిక ఆధాయం అందుకోనున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం, ఉద్యోగుల లేఆఫ్‌ల తరుణంలో తమ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించటం గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్‌కుమార్ తెలిపారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి శివరామ్ నిరూపించినట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా" యన్. సవిత, కోఆర్డినేటర్‌డా" జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 01/ అక్షరం న్యూస్ –:
మే డే" సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు మేడే జెండాను మున్సిపల్ మహిళా నాయకురాలు సలిగంటి సుశీల ఆవిష్కరించారు, అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ 140 సంవత్సరాల కింద జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని గుర్తు చేసుకొని మేడే జరుపుకుంటున్నామని, ఆ పోరాటం మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులకు, కష్టజీవులకు అండగా నిలబడే ఎర్రజెండా పుట్టిన రోజని, ఎర్రజెండా అండతో ప్రపంచవ్యాప్తంగా అనేక సమ్మెలు పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి కొన్ని దేశాల్లో కార్మిక వర్గ రాజ్యాన్నే స్థాపించుకున్నారని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను తెచ్చిందని లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించే అంతవరకు కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, ఇప్పటికైనా ఎన్నికల వాగ్దానాల అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, బసంత నగర్, రైస్ మిల్లు పరిశ్రమతో పాటు గ్రామ గ్రామాన ఎర్రజెండాను ఎగరవేసిన కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే అమరుల యాధిలో రాబోయే రోజుల్లో సంగటిత ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అదే చికాగో అమరవీరులకు అర్పించే నిజమైన నివాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, పెద్దపల్లి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బొంకూరి సాగర్, నాయకులు సతీష్, శంకర్, చింతలమరియా, సుశీల, మద్దెల రాజయ్య, రాజేష్, అన్వేష్, అంజయ్య, రవి, కర్ణాకర్, లింగయ్య, లక్ష్మీ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను పరిరక్షించాలి...

- అమరవీరులకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)
ప్రభుత్వ కార్యాలయాల లోనే కాకుండా ప్రైవేటు రంగాలలో పనిచేసే కార్మికులందరి హక్కులను పరిరక్షించాలని మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మేడే వేడుకలు గ్రానైట్, షెల్ఫ్ ల తయారీ, పెయింటింగ్, సుతారి, ఉపాధి హామీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కూడి మే డే జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున అంటే 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం, న్యాయమైన వేతనాల కోసం, రోజుకు8పని గంటలు మాత్రమే ఉండాలని హే మార్కెట్లో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పెట్టుబడిదారులు జరిపిన కాల్పులు, ఉరిశిక్షల రక్తపాతంలో ఎందరో కార్మికులు అమరవీరులయ్యారని, ఈ ఉద్యమ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు హక్కుల ను కొంతమేరకు సాధించుకోవడం జరిగిందని, చారిత్రక ఘట్టం జరిగిన ఈ రోజున మేడే జరుపుకోవడం కార్మికుల ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించడం, వారి సమస్యలపై అవగాహన కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, కానీ నేటికీ ప్రైవేట్ రంగాలైన ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు వస్త్ర దుకాణాలు, లాంటి తదితర ప్రైవేట్ సంస్థలలో పని చేసే కార్మికులకు శ్రమకు తగిన వేతనం రావడంలేదని, కార్పొరేట్ సంస్థలలో, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడి జరుగుతున్నప్పటికీ, కార్మికుల హక్కులు పరిరక్షించాల్సిన లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం దురదృష్టకరమని, ఇకనైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ శ్రీను భూక్యా రవి ధరావత్ ఉపేందర్, భానోత్ నందా, గుగులోతు బావ్ సింగ్, ధరావత్ రాము గుగులోతు నగేష్, ధరావత్ శివాజీ, భానోత్ మున్నా, బానోత్ రమేష్ ధారావత్ నాగేశ్వరరావు, భూక్య నాగేంద్రబాబు నాగరాజు శ్రీను, ఉపేందర్ శంకర్, సాయి,వీరన్న, మాధవ సతీష్ అనిల్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## అనారోగ్య విశ్రాంత ఎస్సై మౌలానా చికిత్సకు పోలీసు అధికారుల చేయూత....





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 ( అక్షరం న్యూస్)
. ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత ఎస్సై మహమ్మద్ మౌలానా బ్రెయిన్ స్ట్రోక్ మరియు హృద్రోగానికి సబందించిన చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల వలన చికిత్స పొందకుండా ఇంటికే పరిమితమై ప్రభుత్వ ఇ.హెచ్.ఎస్ సౌకర్యం కూడా అందుబాటులోకి రానందున తోటి పోలీసు అధికారులను సహాయం కోరగా విశ్రాంత డిఎస్పి బి రవీంద్రనాథ్ విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు స్పందించి తోటి సహచరుడిని ఆరోగ్యవంతున్ని చేయాలనే పట్టుదలతో ప్రస్తుతం ఖమ్మంలో పని చేస్తున్న అధికారులు మరియు పూర్వం ఖమ్మంలో పనిచేసిన అధికారులను విశ్రాంత పోలీసు అధికారుల సంఘంను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సుమారు ఒక లక్షా యాభై వేల రూపాయలను విశ్రాంత ఎస్సై మౌలానా బ్యాంక్ అకౌంట్లో వేసి, బీబీనగర్ దగ్గర లోని ఎయిమ్స్ లో గాని లేదా హైదరాబాదులోని నిమ్స్ లో గాని ఆయన్ను చేర్పించి ఆరోగ్యవంతుడిని చేయించాలని వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆర్థిక సహాయ వివరాలు అందించి ప్రయాణానికి సన్నాహం చేసుకోవాలని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరినారు. ఆర్థిక సహాయం అందించుటలో ముందున్న విశ్రాంత మరియు ఉద్యోగ బాధ్యతల్లో ఉన్న, చక్రపాణి, కే శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రమణమూర్తి, శేషు కుమార్, పి వి గణేష్, మోహన్ రాజా,నరేష్ రెడ్డి, సతీష్, జి వెంకటరావు, బిల్లా అశోక్ కుమార్ మరియు ఇతర అధికారులకు మరియు విశ్రాంత పోలీస్ అధికారుల సంఘానికి, మౌలానా మరియు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బహుజన రాజ్యమే లక్ష్యం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 01/ అక్షరం న్యూస్ –:
స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా, పాలకులు మారినా అణగారిన వర్గాల తలరాతలు మారలేదని బహుజన సమాజ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ విమర్శించారు. పార్లమెంట్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్,వరంగల్ జోన్ – 2 ఛీఫ్ జోనల్ ఇంచార్జ్ దాగిళ్ళ దయానంద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలించినా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దళితులు, బహుజనుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగినట్లుగానే నేటికీ దళితులపై దాడులు,అత్యాచారాలు కొనసాగుతున్నాయని, దీనికి బహుజనులు పాలితులుగా ఉండటమే కారణమని పేర్కొన్నారు. బహుజనుల కష్టాలు తీరాలంటే రాజ్యాధికారం సాధించడం తప్ప మరో మార్గం లేదని,ఆ దిశగా కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో కాన్షీరామ్ అంబేద్కర్ ఆశయాలతో పేద ప్రజలకు ఓటు హక్కు విలువను ఎలాగైతే చాటిచెప్పారో, తెలంగాణలోనూ అదే ఒరవడిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో అగ్రవర్ణాల ధనబలాన్ని ఎదుర్కోవడానికి బహుజనుల వద్ద బలమైన సిద్ధాంతం, ఓటు బలం ఉన్నాయని గుర్తు చేస్తూ, తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ధనం కంటే ప్రజల ఆకాంక్ష గెలిచిందో, రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా అలాగే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే 2028 ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించడమే తమ లక్ష్యమని విబ్రాం శేఖర్ ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్. కార్యదర్శి నక్క తిరుపతి కోశాధికారి పులిపాక బొంద్యాలు మహిళా కన్వినర్ అనిత,పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి సిపెల్లి కొమురయ్య, అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు భూమయ్య, కోశాధికారి మల్లారపు రవి. పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,నియోజకవర్గ స్థాయి బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసవపురం గ్రామంలోసిఐటియు జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ పాశం హైమావతి వెంకటేశ్వర్లు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సిఐటియు జెండాను శుక్రవారం

మేడే సందర్భంగా సర్పంచ్ హైమావతి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీపీఐ గ్రామ కార్యదర్శి దొబ్బల నరేష్, కృష్ణమాచారి, మాతలాపురం సైదులు, జంగా కృష్ణారెడ్డి, కాసులు, జన్మధు, సూరంపల్లి గోపాలరావు, కొండపల్లి రామారావు. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట / మే 1 / అక్షరం న్యూస్ –:

ఇల్లంతకుంట మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యమని, దేశ ఆర్థిక వ్యవస్థలో వారి కృషి కీలకమని తెలిపారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు సూచించారు. అనంతరం కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల కార్తిక్, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, కూనబోయిన రఘు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కార్మిక సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్‌లో ఘనంగా మేడే వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట / మే 1/ అక్షరం న్యూస్ –:

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు పయ్యావుల మల్లేశం, ఎర్ర బాబు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ, ఉత్పత్తి రంగంలో భాగమై దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల కష్టం, త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే సబ్బండ కులాల కర్షక కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని, ఆదర్శవంతమైన పారిశ్రామిక విధానాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణ రంగాలతో పాటు ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు సహా పలు రంగాల కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గన్నేరం వసంత, మాజీ సర్పంచ్ గోడిసేల జితేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కరేద స్వప్న, కరుణాకర్ రెడ్డి, నాయకులు మిసరగండ్ల అనిల్, లింగంపల్లి అనిల్, కౌటం రవి, ఈర దేవరాజు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్లపై వరి ధాన్యాలు పోయవద్దు: ఎస్సై అశోక్ కీలక సూచన



రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఇల్లంతకుంట / మే 1 / అక్షరం న్యూస్ –:

ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు స్థానిక ఎస్సై అశోక్ ముఖ్యమైన సూచనలు చేశారు. ఇటీవలి కాలంలో రోడ్లపై వరి ధాన్యాన్ని కుప్పలుగా పోయడం పెరిగిన నేపథ్యంలో, ఇది ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారులపై ధాన్యం ఉండటం వల్ల వాహనాలు జారిపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ, రైతులు తమ కష్టార్జిత పంటను రోడ్లపై పోయడం కంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని పోసుకోవాలని స్పష్టంగా సూచించారు. ఇది రైతులకే కాకుండా వాహనదారులు, పాదచారుల భద్రతకు కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది స్వయంగా రంగంలోకి దిగారు. రహదారులపై ఉన్న వరి ధాన్యం కుప్పలుపై గల బండరాళ్లు, ఇతర అడ్డంకులను తొలిగించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు పోలీసుల ఈ చర్యలను హర్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ప్లాంట్ లో ఘనంగా మేడే దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని రామగుండంలోని ఎన్టీపీసీ సంస్థలో ఘనంగా నిర్వహించారు. ప్లాంట్ పరిధిలోని మే డే పార్క్‌లో శుక్రవారం ఉదయం 8:15 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రామగుండం ఁ తెలంగాణ ప్రాంతాల కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని ప్రధాన మేనేజర్లు, విభాగాధిపతులు పాల్గొని కార్మికులతో ఐక్యతను వ్యక్తం చేశారు. కార్మికుల అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ, సంస్థ అభివృద్ధిలో వారి కీలక పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో ప్రసంగించిన కార్యనిర్వాహక సంచాలకుడు ఉద్యోగుల అంకితభావం, కృషి, సహనాన్ని అభినందించారు. ఐక్యత, భద్రత, అత్యుత్తమ పనితీరు కోసం అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. అలాగే ఉద్యోగుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ఎన్టీపీసీ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పలు విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. ఈ వేడుకలు కార్మికుల గౌరవాన్ని గుర్తుచేస్తూ, సానుకూలమైన మరియు పురోగతిశీల పనివాతావరణాన్ని పెంపొందించాలనే ఎన్టీపీసీ సంకల్పాన్ని మరోసారి తెలియజేశాయి. ఉద్యోగులందరూ కార్మిక దినోత్సవాన్ని గౌరవంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

## మండలంలోఘనంగా మే డే ఉత్సవాలు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 01:

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు మే డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, భవన నిర్మాణరంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, సిపిఎం నాయకులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, కడారి ఐలయ్య. కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు కడారి అంజనేయులు, బైరగోని బాలరాజు, సిపిఐ నాయకులు కావటి యాదగిరి, మడికంటి సోమన్న, అశోక్, రాములు, ముప్పిడి ఎల్లయ్య, భవన నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు రాసమల్ల కొంరయ్య, బానోతు మహేందర్,కృష్ణ, అంజయ్య, సమ్మయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దుకై, మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని ఉధృతం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు.
- సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/1 మే / అక్షరం న్యూస్:

కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పునర్దన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుకై మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని ఉధృతం చేయాలని బి మధు పిలుపునిచ్చారు. శుక్రవారం 140 వ మే డే ఉత్సవాలను పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తగూడెం పట్టణంలో జరిగిన సభల్లో పాల్గొని మాట్లాడారు. మేడే 140 సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీ నిరంకుశంగా అడ్డుపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పయనిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి కార్మికులతో 12 గంటల ఎట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కోసం కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నారని వారి స్ఫూర్తితోనే మేడే ఆనాడు ప్రారంభమైందని గుర్తు చేశారు. మరోసారి మే డే స్ఫూర్తితో నిరంకుశ మోడీ సర్కార్ కి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించకుండా మతం మత్తు జల్లి కార్మికులను మతం పేరుతో విభజించి కార్మికుల హక్కులను మోది కాజేస్తున్నారని బి మధు ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తుల కోసమే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని నీ తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మిక సమస్యలపై ప్రశ్నించేందుకు యూనియన్ లేకుండా చేసి శ్రమ దోపిడీకి మోడీ పాల్పడుతున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వత్తాసుపలకటం దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మోడీ తీసుకు వచ్చిన కోడ్లను అత్యంత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. హక్కులను కోల్పోతే కార్మిక తిరుగుబాటు తప్పదని ఆ తిరుగుబాటులో మోడీతో పాటు ఆయనకు భజన పలుకుతున్న అన్ని బూర్జువ పార్టీలు కార్మిక ఆగ్రహానికి గురి అవ్వటం ఖాయమని బి మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ అధ్యక్షతన జరిగిన సభల్లో టీ ఏం ఎస్ ఆర్ యు రాష్ట్ర నాయకులు రాజేష్, మాతంగి రాజేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు అంబాలదుర్గమ్మ నందిపాటి రమేష్, జునుమల నగేశ్, ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు జి రాజారావు వై వెంకటేశ్వరరావు సురం ఐలయ్య, గిడ్ల శ్యామ్ కుమార్, గుగులోత్ సక్రాం, గంగ , రమేష్, రాములు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మే డే నినాదాలతో మారుమోగిన ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్

- ఎర్రజెండాలతో రెపరెపలాడిన ఎన్టిపిసి ప్రాంతం
- ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో ఘన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి. మే1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రపంచ కార్మికుల దినోత్సవం “మే డే” సందర్భంగా ఎన్టిపిసి ప్రాంతం ఎర్రజెండాలతో, నినాదాలతో కళకళలాడింది. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మేడే వేడుకలు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్‌లో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు కార్యాలయం నుండి ఎన్టిపిసి లేబర్ గేట్ వరకు, అక్కడి నుండి మేడిపల్లి సెంటర్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలను చేతబట్టి “మే డే జిందాబాద్”, “కార్మిక ఐక్యతే శక్తి” వంటి నినాదాలతో ప్రాంతమంతా మారుమోగించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు, మహిళలు పాల్గొనడం విశేషం. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చిలుక శంకర్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మే డే పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి నష్టదాయకమని విమర్శించారు. ఈ కోడ్లను రద్దు చేసేంతవరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మేడే వేడుకలతో ఎన్టిపిసి ప్రాంతం అంతా ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది. కార్మికుల ఐక్యత, పోరాట సంకల్పం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో కె జ్యోతి, బి బుచ్చన్న,పి స్వామి, బి కొమురయ్య, ఓ సుధాకర్, ఆర్ రాయమల్లు, చందు, ఏ రవి, దుర్గం రవి, పెరక వెంకట స్వామి, ఎం రమేష్, శ్రీనివాస్, రాయ మల్లమ్మ, భాగ్యమ్మ, శంకరమ్మ శంకర్ గుండు రాజన్న, రాధక్క, లక్ష్మి, లలిత, అలివేల ప్రమీల, తిరుపతి, మురళి తో పాటు 200 మంది పాల్గొన్నారు.

## విద్యార్థి యశ్వంత్ ను ఘనంగా సన్మానించిన మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ కృష్ణవేణి దంపతులు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1/తల్లాడ ( అక్షరం న్యూస్) తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల కాలంలో విడుదలైన టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాలలో మల్లవరం గ్రామానికి చెందిన యూనివర్సల్ విద్యార్థి గుడిపల్లి యశ్వంత్ 556 మార్కులు సాధించాడు. బాగా చదివి ఇంతటి మార్కులు సాధించిన యశ్వంత్ కి మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ , తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి శాలువాతో సత్కరించి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా కటికి కిరణ్ కుమార్ దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి నుంచి తమ భవిష్యత్తును మార్చుకునే విధంగా ఉంటుందని పై చదువులు చదివి ఇలాంటి ఉత్తీర్ణత సాధించి మంచి స్థాయిలో స్థిరపడి మిమ్మల్ని కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు తమ ఊరికి మంచి పేరును గుర్తింపుని తీసుకురావాలని విద్యార్థులు ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం వారికి లభిస్తుందని ఈ సందర్భంగా వారు ఇరువురు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొమిర లో ఘనంగా మే డే వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి మే 01(అక్షరం న్యూస్).

ఓదెల మండలం లోని పెద్ద కొమిర గ్రామంలో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు సందర్భంగా. హమాలి సంఘం అధ్యక్షులు జెండాను లు సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలుపుతూ కార్మికులరక్తం నుండి పుట్టింది ఎర్రజెండా అనిఅన్నా గత140 ఏళ్ల క్రితం మొదటిసారిగా అమెరికా, జపాన్, జర్మనీలో కర్మాగార వ్యవస్థ వచ్చి అక్కడ అనేకమైన కార్మికుల తిరుగుబాటు జరిగిందని ఆ తిరుగుబాటు 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ఏం మార్కెట్ అనే ప్రాంతంలో మొదటిసారిగా కార్మికులందరూ ఐక్యమై ఫ్యాక్టరీ యజమానుల పైన తిరుగుబాటు చేసిన ఆ రోజులలో కార్మికులకు ఏ హక్కులు లేవు పని దినములకు ఒక సిస్టం లేదు రోజుకు 16 గంటల నుండి 24 గంటలు పని చేసిన రోజులవి మనకిక బతుకుదెరువు లేదు ఇక తిరుగుబాటు చేయడమే బతుకుదెరువు అని 1886 మే 1న ఎం మార్కెట్లో చికాగో నగరంలో తిరుగుబాటు బావుటను ఎగురవేస్తూ ఆ యొక్క ర్యాలీ చేస్తున్న కార్మికుల పైన విచక్షణ రహితంగా బుల్లెట్ల వర్షం కురిపించినటువంటి అమెరికా సామ్రాజ్యవాదులు ఆరోజు చాలామంది కార్మికులకు కాళ్లు రెక్కలు విరిగి దెబ్బలు తాకి ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే వీర మరణం పొందారు ఆ యొక్క చిందినటువంటి రక్తం నుంచే ఏర్పడ్డదే ఎర్రజెండా అని అన్నారు కార్మికుల శ్రమ దోపిడీతో వల్ల రక్తం బొట్టుతో తయారైన ఎర్రజెండా అని ప్రతి కార్మికునికి అండగా నిలిచిందని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉప్పుల సదయ్య నాగపూర్ ఎల్లయ్య రాపర్తి సాగర్ నల్లగోని మల్లేష్ దెబ్బట కళ్యాణ్ జక్కుల రమేష్ జక్కుల మహేందర్ పని శ్రీనివాస్ గజ్జల రాజయ్య మిట్టపల్లి లవన్ కుమార్. కనికి రెడ్డి. తిరుపతి నాగపురి రవి రాజలింగు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- మండలంలో ఘనంగా మేడే వేడుకలు




జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మే 01 : కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను మే డే సంద ర్భంగా భేషరతుగా ఎత్తివేయా లని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, పార్టీ మండల కార్య దర్శి కావటి యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మే డే సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మండల కార్యదర్శి కావటి యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొనిపార్టీ జెండాను ఆవిష్కరించిన అనం తరం ర్యాలీ నిర్వహించి మే డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టలకు వ్యతిరేకంగా ప్రత్యక్షంగా పోరాటలకు కార్మికులంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిదంగా మండలం లోని వివిధ గ్రామా లలో సైతం మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం,పార్టీ నాయకులు పసుల దానియల్, ముప్పిడి ఎల్లయ్య, దామెర అబ్బయ్య,మడికంటి సోమయ్య, బిర్రు నాగేష్,సురుగు రమేష్ గౌడ్,గుండె సుధాకర్,గుండ్ల మురళి,పండుగ మల్లేశం,తూడి రేణుబాబు,తూడి బుచ్చయ్య, జనిగల అంజయ్య, శ్రీకాంత్, సాధం అశోక్,విజయ్,ప్రవీణ్, ఆటో యూనియన్ నాయకుడు రాజు,విజయ్,కావటి కీర్తిక తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 140వ మే డే సందర్భంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అయిన ఎండి యాకూబ్ ,గిట్ల లక్ష్మారెడ్డిలి ఆధ్వర్యంలో శుక్రవారం సిఐటియు ఆఫీస్ వద్ద అధ్యక్షుడు ఎండి యాకూబ్ ,ఎన్టిపిసి గేట్ వద్ద ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, మేడిపల్లి సెంటర్లో కన్వీనర్ ఎన్ బిక్షపతి ,ఆదివారం సంత వద్ద హమాలి నాయకుడు పోశం సిఐటియు జెండాలు ఎగురవేశారు.

ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే చారిత్రాత్మక "మేడే" పోరాటానికి 24 సంవత్సరముల ముందే భారత దేశంలో 8 గంటల పని దినం కోసం సమ్మె చేశారని 1862 మే నెలలో "హూరా స్టేషన్" కు చెందిన 1200 మంది కార్మికులు భారతదేశంలో రైల్వే ప్రారంభమైన తొమ్మిది సంవత్సరములలోనే సమ్మె చేశారని. అలాగే 8 గంటల పని దినం కోసం అమెరికాలో 1864 లో ఉద్యమం మొదలైనదని 1886 మే 1న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రారంభం అయినదని ఈ ఉద్యమానికి కేంద్రంగా చికాగో నగరంలో కార్మికులు పనులు బందు పెట్టి నారు "హే మార్కెట్" వద్ద జరుగుతున్న శాంతియుత సమావేశంలో పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని ఈ కాల్పులలో వందలాదిమంది గాయపడగా కొంతమంది కార్మికులు చనిపోయారని ఈ ఘటనకు బాధ్యులనే నేపంతో నలుగురు కార్మిక నాయకులను ఉరితీసారని ఈ సందర్భంగా అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగినది. లి లి




ఆ తర్వాత కాలంలో "మే డే" అంతర్జాతీయ కార్మిక వర్గానికి కేంద్ర బిందువు అయినది ఎన్నో రాజకీయ డిమాండ్లు వివిధ స ం ద ర్ భా ల లో చే ర్ చ బ డ్డా ం ౦ ౦ . అంతర్జాతీయ కార్మిక సంఘీభావం ,అందరికీ ఓటు హక్కు, సామ్రాజ్యవాద యుద్ధ వ్యతిరేకత ,వలసవాద అణచివేత వ్యతిరేకత, రాజకీయ ఆర్థిక సంఘాలు ఏర్పరచడానికి హక్కు, రాజకీయ ఖైదీల విడుదల వంటివి అనేక కార్మిక వర్గ రాజకీయ పోరాటాలు కొనసాగించిన చరిత్ర ఉన్నది . లి

'మే డే"కు ఉన్న స్వభావాన్ని మొద్దు పరచడానికి ,"మే డే" రాజకీయ స్వభావాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వాలు, ప్రభుత్వ తొత్తులైన కొన్ని సంఘాలు, పెట్టుబడిదారులు కుట్రలు చేస్తున్నారని వాటిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన "మే" నెల "మొదటి రోజున" ప్రపంచ కార్మిక వర్గం, కమ్యూనిస్టు పార్టీలు అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం జరుపుతూనే ఉన్నారు. అలాగే ఎన్ టి పి సి ఉత్పత్తిలో భాగస్వాములైన కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని, అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని ,వేతనాల కోతలు మానుకోవాలని, పీ వీ సీ ని రద్దు చేయాలని, మహిళా కార్మికులకు సమాన హక్కులు కల్పించాలని అలాగే ఎన్ టి పి సి సంబంధించిన చర్చలలో గుర్తింపు సంఘాలతో పాటు కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగినది. లిలి

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక వర్గ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా మూడు వ్యవసాయ చట్టాలుగా మార్చేందని, ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని, కనీస వేతనం 26000/- పెంచాలని, ప్రభుత్వం కొనసాగిస్తున్న దోపిడి అణచివేతలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం సమరశీల పోరాటానికి సిద్ధం కావలసిన అవసరాన్ని నేటి "మేడే" పోరాట దినం గుర్తుచేస్తున్నదని అన్నారు. లిలి

ఈ కార్యక్రమంలో ఆడెపు రమేష్ ,కె రాజ్ కుమార్, కే మల్లేష్, టి రవి, దండ రాఘవరెడ్డి ,షమీం ,అశోక్, కనకయ పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమలో నుండి పుట్టింది ఎర్రజెండా లక్ష్మణ్

ఓదెల/ పెద్దపల్లి మే 01

(అక్షరం న్యూస్) కార్మికుల శ్రమల నుండి పుట్టింది ఎర్రజెండా అని కామ్రేడ్ లక్ష్మణ్ అన్నారు సందర్భంగా

ఓదెలలో ఘనంగా మేడే వేడుకలు వేడుకలు పాల్గొన్న. కామ్రేడ్ తాళ్లపల్లి లక్ష్మణ్. ఓదెల మండలంలో వివిధ గ్రామాలలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో హమాలీ సంఘం అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ పార్టీ జిల్లా కార్యక సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మరియు సిపిఐ పార్టీ నాయకులు హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ గత140 ఏళ్ల క్రితం మొదటిసారిగా అమెరికా, జపాన్, జర్మనీలో కర్మాగార వ్యవస్థ వచ్చి అక్కడ అనేకమైన తిరుగుబాటు జరిగింది ఆ తిరుగుబాటు 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ఏం మార్కెట్ అనే ప్రాంతంలో మొదటిసారిగా కార్మికులందరూ ఐక్యమై ఫ్యాక్టరీ యజమానుల పైన తిరుగుబాటు చేసిన ఆ రోజులలో కార్మికులకు ఏ హక్కులు లేవు పని దినములకు ఒక సిస్టం లేదు రోజుకు 16 గంటల నుండి 24 గంటలు పని చేసిన రోజులవి మనకిక బతుకుదెరువు లేదు ఇక తిరుగుబాటు చేయడమే బతుకుదెరువు అని 1886 మే 1న ఎం మార్కెట్లో చికాగో నగరంలో తిరుగుబాటు బావుటను ఎగురవేస్తూ ఆ యొక్క ర్యాలీ చేస్తున్న కార్మికుల పైన విచక్షణ రహితంగా బుల్లెట్ల వర్షం కురిపించినటువంటి అమెరికా సామ్రాజ్యవాదులు ఆరోజు చాలామంది కార్మికులకు కాళ్లు రెక్కలు విరిగి దెబ్బలు తాకి ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే వీర మరణం పొందారు ఆ యొక్క చిందినటువంటి రక్తం నుంచే ఏర్పడ్డదే ఎర్రజెండా ఆ ఎర్రజెండాను పద్మశాలీలు తయారు చేయలేదు నిన్న కాక మొన్న ఒక పార్టీ పెట్టిన కవిత ఏ కలర్ జెండా పెడితే బాగుంటుందోనని విషయం కాదు పింగిలి వెంకయ్య తయారుచేసిన మూడు రంగుల జెండా కాదు కాబట్టి కార్మికుల యొక్క రక్తం నుంచే పుట్టినటువంటిదే ఎర్రజెండా కాబట్టి 1886లో తిరుగుబాటు తర్వాత ప్రపంచవ్యాప్తంగా జర్మనీ, జపాన్,అమెరికా, ఐరోపకండాల్లో తిరుగుబాటు జెండాను ఎగరవేసిన తర్వాత 1890లో మొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినాన్ని ప్రభుత్వం ప్రకటించింది ఆ ప్రకటన తర్వాతే ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నా కార్యక్రమాన్ని తెలియపరుస్తూ బిజెపి పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు ఎనలేనటువంటి అన్యాయం చేస్తున్నది ఇవాళ సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటుందని మీ అందరికీ మనందరికీ తిరుగుబాటు లేకుండా తరుగుబాటు లేకుండా మనకు న్యాయం జరిగే కొరకు రానున్న కాలంలో ఒక హమాలి కార్మిక సంఘమే కాదు 40 కోట్ల మంది ఈ ఒక్క ఆర్గనైజేషన్ సెంటర్ల కింద కార్మికులు



ఏఐటీయూసీ, సిఐటియు ఇతర సంఘాలలో పనిచేస్తున్నారు కార్మికుల హక్కుల కోసం కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ద్వారానే సాధించుకోవాలని కార్మికులందరికీ సిపిఐ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు స్థానిక సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపి హమాలి కార్మికులకు సంఘం భవనం కోసం ప్రభుత్వ భూమి ఒక గుంట కేటాయించడానికి సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల స్వామి, ఏఐటిసి నాయకులు గరగంటి శంకరయ్య, కొక్కు సదానందం, అప్పని వీరస్వామి, రామినేని తిరుపతి, పెండెం సమ్మయ్య, శాతల్లా సమ్మయ్య, శాతల రవి, హలీమా, కార్మిక సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# నేడు బోదులబండ.. ఎల్లుండి కూసుమంచి, బచ్చోడు వేదికలుగా 'ప్రజా దర్బార్'

- నేలకొండపల్లి మండలం బోదులబండలో రేపు మధ్యాహ్నం 2:30కు..
- ఎల్లుండి ఉదయం 8 గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో... మధ్యాహ్నం 2:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చే లక్ష్యంతో తెలంగాణ, రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాలు శనివారం (రేపు) మధ్యాహ్నం 02:30 గంటలకు నేలకొండపల్లి మండలం బోదులబండ క్లస్టర్ పరిధిలోని ప్రజా దర్బార్ బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బోదులబండ, మోటాపురం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా, పైనంపల్లి, చెన్నారం, కోరట్లగూడెం, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రపురం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాల ప్రజలు హాజరు కావొచ్చు.ఆదివారం (ఎల్లుండి): కూసుమంచి మండలం కూసుమంచి క్లస్టర్ పరిధిలో ఉదయం 08:00 గంటల నుంచి కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. కూసుమంచి, ఈ శ్వ ర మా దా రం, రాజుపేట బజార్, రాజుపేట, గోరిలాపాడు తండా, అజ్మీరా హీరామన్ తండా, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, పెరికసింగారం, మల్లేపల్లి, గ ట్ట స ిం గా రం, జు జ్జు ల రా వు పే ట, వం ల్లా ంంం గూ డెం, లిం గా రం తం డా, గంగబండ తండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు.అదే రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు బచ్చోడు క్లస్టర్ పరిధిలో బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బచ్చోడు, బచ్చోడు తండా, బీరోలు, ఏలువారి గూడెం, పైనంపల్లి, రాజారం, సోలిపురం, మంగలి బండ తండా, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ఏనుకుంటతండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు.



### చెంతకే యంత్రాంగం.. వేదికపైనే పరిష్కారం..

ఈ సదస్సులలో ప్రధానంగా భూ సమస్యలు , ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పింఛన్లు వంటి అంశాలపై ప్రజల నుంచి విన్నపాలను స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండాలని, అర్హులైన బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.సంబంధిత 39 గ్రామాల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ‘బాల భరోసా’ ఒక వరం

- **జిల్లా కలెక్టర్ అంకిత్**
- **మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా “బాల భరోస”కార్యక్రమం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/1 మే/ అక్షరం న్యూస్: జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి “బాల భరోస” కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ వ ా ట ్ల డ ు త ూ ా చిన్నారులఎఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘బాల భరోసా’ కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,?న్యూరో డెవలప్‌మెంట్ నాడీ వ్యవస్థ సంబంధిత సమస్యలు,?శారీరక ఎదుగుదల లోపాలు,మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వార వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని , దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. “ బాల భరోస” కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు . ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు.అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టర్లలో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ మరియు శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ,సంతోషంగా, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి “బేటి బచావో” కార్యక్రమంలో భాగంగా “భేటీ జన్మోత్సవ్”నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కె సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపిఓలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకుబిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ..

- **గోపాలపేట సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 తల్లాడ (అక్షరం న్యూస్) అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియపరచిన గ్రామ సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకట్ మరియు ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ మరియు ఫీల్డ్ ఆఫీసర్ పంచాయతీ సిబ్బంది వారికి మిఠాయిలను పంచిపెట్టిన గ్రామ పెద్దలు ఉన్నారు.



### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేకంలో పాల్గొని..

## ప్రత్యేక పూజలు చేసిన..ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 1 (అక్షరం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు .ఈ పవిత్ర కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , ఆయన సతీమణి వరలక్ష్మి పుణ్య దంపతులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమం ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపింది. అర్చకులు అగ్ని హోమాలు, యజ్ఞాలు నిర్వహించి, పవిత్ర తీర్థంతో ఆలయ గోపురం మరియు విగ్రహాలకు కుంభాభిషేకం చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, “మన స ం స ్ కృ తి , సంప్రదాయాలను కాపాడే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి. దేవాలయాలు ప్రజలలో నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను” అని పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం పొందారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా స్వాగతించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు విస్తృతంగా పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తపరిచారు.







# అయూబ్ జన్మదినానికి శుభాకాంక్షల వెల్లువ



- **సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు నేతల ఆశీస్సులు.**

హైదరాబాద్ / మే 1 / అక్షరం న్యూస్ –: వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. మహమ్మద్ అయూబ్ జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలలో ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మరియు పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఆశీస్సులు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డికి మరియు వరంగల్ జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఫోన్ ద్వారా శు భాకాంక్షలు తెలిపిన దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, బసవరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్యతో పాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.












## కార్పొరేట్ ఏరియాలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించిన ఏఐటీయుసి నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 మే /అక్షరం న్యూస్ :
కార్పోరేట్ ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్స్ లో శుక్రవారం ఉదయం 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఐటియుసి ముఖ్య సలహాదారులు శేషయ్య,కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు హృదయపూర్వక మే డే శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.44 లేబర్ చట్టాలను 4 కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించే విధానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. అలాగే 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని, వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఆ కార్మికుల రక్త తర్పణంతో ఎగిరిన ఎర్రజెండా ప్రపంచ కార్మిక వర్గానికి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. కార్మిక హక్కులను హరించాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టే విధంగా ఎఐటియుసి యూనియన్ ఇచ్చే పిలుపుకు కార్మికులంతా ఏకమవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి రాము, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సీనియర్ నాయకులు ఎర్రగని క్రిష్ణయ్య,నాగయ్యా,నితిన్,నరేష్,సుధీర్,సూర్యప్రభ,రమేష్, రబ్బానీ, ఏం.శ్రీను,గణేష్,ప్రవీణ్, లక్ష్మయ్య,కొత్తూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల రక్తంతో పుట్టింది ఎర్రజెండా. లక్ష్మణ్




ఓదెల/ పెద్దపల్లి మే 01(అక్షరం న్యూస్)
కార్మికుల రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా అని కామ్రేడ్ లక్ష్మణ్ అన్నారు సందర్భంగా ఓదెలలో ఘనంగా మేడే వేడుకలు వేడుకలు పాల్గొన్న. కామ్రేడ్ తాళ్లపల్లి లక్ష్మణ్. ఓదెల మండలంలో వివిధ గ్రామాలలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో హమాలీ సంఘం అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ పార్టీ జిల్లా కార్యక సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మరియు సిపిఐ పార్టీ నాయకులు హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ గత140 ఏళ్ల క్రితం మొదటిసారిగా అమెరికా, జపాన్, జర్మనీలో కర్మాగార వ్యవస్థ వచ్చి అక్కడ అనేకమైన తిరుగుబాటు జరిగింది ఆ తిరుగుబాటు 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ఏం మార్కెట్ అనే ప్రాంతంలో మొదటిసారిగా కార్మికులందరూ ఐక్యమై ఫ్యాక్టరీ యజమానుల పైన తిరుగుబాటు చేసిన ఆ రోజులలో కార్మికులకు ఏ హక్కులు లేవు పని దినములకు ఒక సిస్టం లేదు రోజుకు 16 గంటల నుండి 24 గంటలు పని చేసిన రోజులవి మనకిక బతుకుదెరువు లేదు ఇక తిరుగుబాటు చేయడమే బతుకుదెరువు అని 1886 మే 1న ఎం మార్కెట్లో చికాగో నగరంలో తిరుగుబాటు బావుటను ఎగురవేస్తూ ఆ యొక్క ర్యాలీ చేస్తున్న కార్మికుల పైన విచక్షణ రహితంగా బుల్లెట్ల వర్షం కురిపించినటువంటి అమెరికా సామ్రాజ్యవాదులు ఆరోజు చాలామంది కార్మికులకు కాళ్లు రెక్కలు విరిగి దెబ్బలు తాకి ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే వీర మరణం పొందారు ఆ యొక్క చిందినటువంటి రక్తం నుంచే ఏర్పడ్డదే ఎర్రజెండా ఆ ఎర్రజెండాను పద్మశాలీలు తయారు చేయలేదు నిన్న కాక మొన్న ఒక పార్టీ పెట్టిన కవిత ఏ కలర్ జెండా పెడితే బాగుంటుందోనని విషయం కాదు పింగిలి వెంకయ్య తయారుచేసిన మూడు రంగుల జెండా కాదు కాబట్టి కార్మికుల యొక్క రక్తం నుంచే పుట్టినటువంటిదే ఎర్రజెండా కాబట్టి 1886లో తిరుగుబాటు తర్వాత ప్రపంచవ్యాప్తంగా జర్మనీ, జపాన్,అమెరికా, ఐరోపకండాల్లో తిరుగుబాటు జెండాను ఎగరవేసిన తర్వాత 1890లో మొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినాన్ని ప్రభుత్వం ప్రకటించింది ఆ ప్రకటన తర్వాతే ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నా కార్యక్రమాన్ని తెలియపరుస్తూ బిజెపి పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు ఎనలేనటువంటి అన్యాయం చేస్తున్నది ఇవాళ సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటుందని మీ అందరికీ మనందరికీ తిరుగుబాటు లేకుండా తరుగుబాటు లేకుండా మనకు న్యాయం జరిగే కొరకు రానున్న కాలంలో ఒక హమాలి కార్మిక సంఘమే కాదు 40 కోట్ల మంది ఈ ఒక్క ఆర్గనైజేషన్ సెంటర్ల కింద కార్మికులు ఏఐటీయూసీ, సిఐటియు ఇతర సంఘాలలో పనిచేస్తున్నారు కార్మికుల హక్కుల కోసం కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ద్వారానే సాధించుకోవాలని కార్మికులందరికీ సిపిఐ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు స్థానిక సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపి హమాలి కార్మికులకు సంఘం భవనం కోసం ప్రభుత్వ భూమి ఒక గుంట కేటాయించడానికి సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల స్వామి, ఏఐటిసి నాయకులు గరగంటి శంకరయ్య, కొక్కు సదానందం, అప్పని వీరస్వామి, రామినేని తిరుపతి, పెండెం సమ్మయ్య, శాతల్లా సమ్మయ్య, శాతల రవి, హలీమా, కార్మిక సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

- **రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/1 మే/ అక్షరం న్యూస్ :
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షించి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించాలని, రైతు నమోదు చేపట్టాలని తెలిపారు. 5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని, విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాబోయే సీజన్లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.



ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన -2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పంట ఉత్పత్తులు, ధాన్యం కొనుగోలు, విభిన్న పంటల సాగు, ఆదాయ అభివృద్ధి అంశాలపై రైతులకు వివరించి అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించి పని ప్రదేశాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో తగు చర్యలు చేపడతామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

# చికాగో వీరుల త్యాగఫలం కార్మిక వర్గానికి దిక్సూచి

- ఎనిమిది గంటల పనిదినం కోసం సాగిన పోరాటం అజరామరం
- ప్రస్తుత పాలకులు కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు
- 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడం శ్రమశక్తిని దోచుకోవడమే
- కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోవాలి
- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ దేశ ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపెట్టు
- మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 141వ మేడే..723 కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/1 మే/ అక్షరం న్యూస్:
చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండావిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దేశ ప్రయోజనాలకు విఘాతమని, ఈ దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. మేడే స్ఫూర్తితో అన్యాయమైన విధానాలను ఎదిరించి, పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మరో పోరాట దశకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాపితంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాగో అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకున్నామని, కార్మికవర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609